

# వ్యర్థ జీవితము

"అమ్మా! కాళ్లు నొప్పులా" అన్నాడు వృద్ధుడు తన మనుమరాలిని చూచి.

"పరవాలేదులే తాతా! మెల్లిగా నడుస్తాను" అంది పాపం ఎనిమిదేండ్ల బాలిక.

"పోనీ నడువలేకపోతే కూర్చోమ్మా. కర్ర పుచ్చుకొని ఊళ్ళోకి వెళ్లివస్తా. ప్రొద్దుటనుంచి అన్నం తిన లేదు గూడ. కాసేపు పడుకో."

బిడ్డ కన్నీరు కార్చసాగింది. కాని గ్రుడ్డి ముదుసలికి అంతా అంధకారమే. మనుమరాలిని దగ్గరకు లాక్కొన్నాడు. రెండు అశ్రుకణములు అతని చేతికి వేడిగా తగిలాయి. పిల్ల కళ్లు తడిమి చూచాడు. అమె ఏడుస్తోంది. వృద్ధునకు హృదయం చలించి పోయింది. తానుగూడ బిగ్గరగా ఏడ్వటం మొదలెట్టాడు. పిల్ల కన్నీళ్లు తుడుచుకుంటూ "తాతా! పోదాములే ఆలస్య మయితే అంతా తలుపు వేసుకొని పరుంటారు" అంది. కర్ర చేతికి అందించింది. ఇద్దరూ మాధాకబళం అడుక్కు రావటానికి ఊళ్ళోకి బయలుదేరారు.

"మాధాకబళం అమ్మగారండీ" అని ముసలివాడు అరుస్తున్నాడు. పిల్ల తాతచేతిలోని కఱ్ఱ రెండవ కొనను పట్టుకొని దారి చూపుతోంది. ఊరంతా దిమ్మతిరిగారు. పట్టెడు మెతుకులైనా దొరకలే. పిల్లకు కాళ్లు తడబడ పడుతున్నాయి. వారిద్దరు ఊరిచివరకు చేరుకొన్నారు. నిరాశ ముసలి హృదయపీఠ మలంకరించింది. ఆశయే మానవ జీవితమునకు ముఖ్యాధారము. ఆశయే లేనిచో ఈ జీవితము శూన్యము, దుఃఖభాజనము. ఎట్టి విషమ పరిస్థితులందైనను మానవుని హృదయగేహమునందు ఆశాజ్యోతి మినుకు మినుకు మనుచుండును. ఇదియే మానవుని ప్రకృతి. ఇదియే ప్రకృతియొక్క లీల.

నేను చల్లగాలికోసం వసారాలో పడుకొని "పత్రిక" తిరగేస్తున్నా. ముసలివాడు ఇంటి ముందఱకు వచ్చి కేక పెట్టాడు. "ఇంకా భ ..నాలు కాలేదు పోరా అబ్బీ" అని మా సీత ముద్దుమాటలతో వచ్చి చెప్పింది.

పిల్ల తూలిపో సాగింది. ఆఖరుకు పిల్ల నేలమీాద కూలబడింది. తాత "అమ్మా" అని పిల్చాడు తన మనుమ

శ్రీ కృష్ణమాచార్య, ఎం. ఏ.

రాలిని. కాని పిల్ల పలుకలేదు. ముసలివాని ఆశాలత తుత్తునియలై పోయింది. ఘొల్లుమన్నాడు. లాంతరు బయటికి తెచ్చి చూచా. పిల్ల రోడ్డుమీద శోషవచ్చి పడుంది. లోపలికి పరుగెత్తి కాసిని నీళ్లు పిల్ల ముఖముమీద కొట్టి, పాలు నోట్లో పోసాం. పాపం కాసేపటికి తెప్పరిల్లింది. "తాతా పోదామా" అంది. తాత కన్నులనుండి జలజల అశ్రుధారలు రాలసాగాయి. మనుమరాలిని దగ్గరకు తీసుకొన్నాడు తాత. ఆ రాత్రి వాళ్లిద్దరు కాస్త అన్నం ముద్ద తిని, మాయింటిముందు నిర్మలాకాశము వంక చూస్తూ నిద్రపోయారు.

ఇది రెండేండ్ల క్రిందటి విషయం.

* * *

మర్నాడు శివరాత్రి. ప్రతిఏటా శివరాత్రికి లక్షలాది ప్రజలు కోటప్పకొండకు బయలుదేరుతారు. వివిధ కులములకు చెందినవారు వేరుమతములకు చెందినవారు సహితము అక్కడ చేరవలసినదే. దురాచారపరులు, దుష్ప్రవర్తనులు, దొంగలు వ్యభిచారులు, ఒకరేమిటి అన్ని తరహాలవాళ్లు అన్ని రకాలవాళ్లు అక్కడహాజరే. తాగటానికి నీళ్ళులేక ఆ జనసమ్మర్దములో పడేకష్టము ఇంతింతగాదు. అందుకనే నాకు అట్లాంటిచోట్లకు పోవటానికి మనస్సు వప్పుకోదు. పుణ్యముమాట అటుంచి. అక్కడజరిగే పాపములకు లెక్కలేదు.

మాలాడ్జిలో ఉండేవాళ్ళంతా రమ్మనమని పీక్కుతింటం మొదలెట్టారు. అందువల్ల ఇష్టంలేకపోయినా బయలుదేరాలి సొచ్చింది. లేడికి లేచిందేప్రయాణమని స్టూడెంట్సుకూడ ఏది అనుకుంటే అది జరిగితీరవలసిందే. ఆ రాత్రంతా ఎవ్వరికి కంటిమీద కునుకుపట్టలేదు. రాత్రి 12-గంటలకల్లా స్టేషనుకు చేరాం. ప్లాటుఫారం మీద ఏమిజనం! ఇసుకవేస్తే రాలకుండాఉంది. పసిపిల్లలు గర్భిణిస్త్రీలు, ఆఖరుకు కాటికి కాళ్లుచాపిన మూడుకాళ్ళ ముదుసలులు సహితము కొండకుపోతున్నారు. అంతా అమాయకపు జనమేగాదు సంబరానికి బయలుదేరింది. విద్యార్థులు సహితము క్రాపు లెగదువ్వుకొని తిరునాల సరదా చూడటానికి గాబోలు ప్లాటుఫారముమీద పచార్లు చేస్తున్నారు.

రైలుగంట కొట్టారు. మరొక రెండు నిముషాలకల్లా రైలు కాళ్ళీడ్చుకుంటూ నడుస్తున్న తిరుపతిడోలీకూలీవలె వచ్చి ఆగింది. రైలంతా కిటకిట లాడుతోంది. పెట్టెతలుపు తెరవటానికిగూడ వీలుదొరకలేదు. జనం ఒకరిమీద ఒకరుబడి తోసుకుంటున్నారు. చంటిపిల్లలు ఒక్కమారుగా "క్యారు"మన్నారు. ఇంతలో రైలు కూతవేసింది. జనం అంతా ఇంకావచ్చిపడ్డారు. రైలు ప్లాటుఫారం దాటిందో లేదో మళ్లా ఆగిపోయింది. గార్డూ, పోర్టర్లూ ప్రతిపెట్టెలోకీ చూస్తున్నారు. చివరను మాపెట్టెదగ్గర కొచ్చి ఆగారు.

"ఎవరు మీపెట్టెలో గొలుసు లాగింద"న్నాడు గార్డు "నేనే"నని నవయువకుడొకడు ముందుకు వచ్చాడు చిరునవ్వు అతనిపెదిమలమీద తాండవిస్తోంది.

"ఏంప్రమాదం వచ్చింది జరిమానావిషయం తెలుసుననుకుంటూ" అన్నాడు కఠినంగా. "మూడునెలల పసిగ్రుడ్డు తండ్రివద్ద ఉండిపోయింది. తల్లి స్టేషనులో దిగబడిపోయిందన్నాడు యువకుడు. తల్లినిబండిలోకి ఎక్కించారు రైలుసాగింది.

పెట్టెలో ఒకమూలనుంచి

"నిన్ను నేను నమ్మి యున్నానురా మా విన్నావ మాలకించు మాదేవరా" అనేపాట వినవచ్చింది. జనం అంతా అటుప్రక్కకి చూచారు. "బాబూ! రెండుకళ్లూ లేనిగుడ్డివాణ్ణి. ప్రభువులు కటాక్షించాలి" అని ఒకఅంధభిక్షకుని ముఖమునుండి దీనాలాపములు వినవచ్చాయి. అతనిపాటలో మాధుర్యములేదు. లయ, భావము వీటిని అసలే పాటించడంలేదు. ఆపాట ఇతరులను పరవశులుగా చేయటానికి పాడుటలేదు. కేవలం జనముయొక్క దృష్టిని తనవైపు మరల్చుకోటానికే అతని ప్రయత్నం.

నెత్తికొక గుడ్డ. నడుముకొక చిరుగులగుడ్డ. పొట్టవెన్ను నంటుకొనియుంది. చేతిన ఒక కఱ్ఱ. ఇదియే. అతని జీవితనావ ప్రక్కన పదియేండ్ల బాలిక. ఆమెయే అతని జీవనజ్యోతి.

అతన్ని చూడటంతోటే గుర్తుపట్ట గలిగాను. చూసి రెండేండ్లయినా అతనిలో ఏమీ మార్పు కనబడ లేదు. అతనిపేరు అప్పడు. నివాసము తెనాలి. కాని ఊళ్ళో గాదు అతనుండటం. ఊరి బయటనున్న మఱ్ఱి వృక్షమే అతని సౌధరాజము. ఏకాలమందైనా అతని నివాసమక్కడే. కుటుంబమంతా మసూచికం వల్ల చితికి పోయింది. తన రెండేండ్లకూతుర్ని గుడ్డి తండ్రి చేతులలో పెట్టి కన్నీరువిడుస్తూ ప్రాణంవిడిచాడు అప్పడి కొడుకు. అప్పటినుంచి ఆగుడ్డితాతయే దిక్కు ఆపిల్లకు. ఆమెను పోషించుటకే అతడు జీవించుట. ఆకొడుకు బిడ్డయే అతని సర్వస్వము. ఆమెయే అతనిమార్గ దర్శి. పగలల్లా రైళ్ళలో తిరిగి యేఅణాడబ్బులో సపాదించి చీకటి వేళకల్లా తనవూరి మఱ్ఱిచెట్టుక్రింద విశ్రమిస్తూండేవాడు. ఇదే అతని దినచర్య. రాత్రిళ్లు మాధాకబళానికి పోతుండే వాడు కాని కొండలియణాలదగ్గర కొచ్చినప్పటినుంచీ రాత్రిళ్లు గూడ రైళ్ళలోనే తిరుగుచున్నాడు.

రైలు ప్రతిమూలా తిరిగాడు. ఆ రెండుపదాలే మరల మరల పాడుతున్నాడు. మధ్యమధ్య ఆ పిల్లకూడ తన సన్నటి కోకిల కంఠముతో చరణాన్ని అందు కుంటోంది, బాండుకు సన్నాయి చేర్చి వాయించినట్లు. పెట్టెలో షుమారు 60, 70 మంది యాత్రీకులు పోతు న్నారు. ఒక్క దిమ్మడీ గూడ ఎవ్వరూ ఇవ్వలేదు.

"బాబూ పోయేది కొండకు, గుడ్డివాడికి ఒక్క దమ్మిడీ దానం చేయండి బాబూ. ఇవ్వాళ ఏమీ దొరక లేదు బాబుల్లారా, కనికరించండి" అని మళ్ళా హెచ్చరించాడు కాని అతనిమీద జాలెందు కుంటుంది. జాలి అనేది మానవ హృదయమునుండి ఏనాడో అంతరించి పోయింది. మేము కూర్చున్న బల్లదగ్గరకు వచ్చారు. పిల్ల నన్ను చూచి గుర్తుపట్టింది. ఆమె సంతోషానికి మేరలేదు.

"తాతా! వేణయ్య బాబుగారే" అంది. వెంటనే అప్పడు నా రెండుకాళ్లూ పట్టుకొని "ఆనాడు రాత్రి పిల్లని రక్షించారు బాబూ" అని తనకున్న కృతజ్ఞను వెలి బుచ్చాడు.

ఇంతట్లోకే ఒక నూతన వ్యక్తి మా పెట్టెలోనికి వచ్చాడు. అతన్ని చూడటంతోటే "తాతా వచ్చాడే" అంది పిల్ల మెల్లిగా, మూలకు వెళ్ళి నక్కి కూర్చున్నారు.

ఆగంతకుడు గూడకట్టు లోపలికి చొక్కా వేసి పైన బెల్టు బిగించాడు. వాననకొడుతూ ఏరంగో తెలియ కుండా ఉన్న కోటు. జుట్టుముడి. ముడిని బైటవదలి పెట్టి నెత్తిన టోపీ ఉంది. తెల్లగా తోమి బోర్లించిన రాచ్చిప్ప ముఖము. ఎర్రగా గారకట్టిన పాచిపళ్లు. నోట్లో తమల పాకు నమలుతో వచ్చాడు అరవ టికెటు కలెక్టరు యమ కింకరుడిలాగ.

"మళ్లీ ఈ పెట్టెలో ఉండావు. దిగిపోడా" అన్నాడు అరవతెలుగుతోటి అప్పణ్ణి చూచి. అప్పడు రెండు కాళ్లు పట్టుకొని బ్రహ్మాస్త్రం వేశాడు. టికెటు కలెక్టరు దిగిపోయాడు. ఇది అప్పడికి రోజూ పరిపాటయి పోయింది. టికెటు కలెక్టరు పొగరుబోతయితే రెండు వడ్డించడం గూడ కద్దు. అంధ భిక్షువు పాపం ఎవరికి లోకువగాడు!

ఒక అరగంట జరిగింది. ఇంతట్లోకే మళ్లీ తయారు ఇంకో టికెటు కలెక్టరు.

"తాతా! ఆతెల్లాయన వచ్చాడే" అంది నింపాదిగాను. అప్పడు గజగజ వణకిపోయాడు. బూటుకాళ్ల దెబ్బలరుచి పాపం ఇంకా మరిచిపోలేదు. ఈ టికెటు కలెక్టరు అంటే రైల్లో తిరిగే భిక్షుకులకంతా హడల్. ఎర్రటి కందగడ్డలాంటి ముఖము, పిల్లికళ్లు, ఎర్రటి మొక్క జొన్న పీచులాంటి రాగిజుట్టు. పిక్కలదాకా పైకిలాక్కు

పోయిన తెల్లటి సూటు; ఇది అతని ఆకారము. క్రూరత్వ మంతా అతని మొగంలోనే ఉంది. ముసలివాడుగాని, కుంటివాడుగాని, పిల్లలుగాని ఆఖరుకు అంధులైనాగాని బిచ్చవాళ్లని ఒదిలేవాడుగాదు. ముందు తన్ని మాట్లాడే వాడు. అందుకనే అప్పుడికి, అతగాడి మనమరాలికి ఇత నంటే అంత భయము.

"అమ్మా! ఇవ్వాళటి కింక లాభములేదు. మనం చేసికొన్న దురదృష్టము. బయటికి త్వరగా దింపమని తన మనుమరాల్ని తొందరపెట్టాడు. బయట చీకటి గాఢాంధకారంగా ఉంది. కన్ను పొడుచుకున్నా ఏమీ కన బడటంలేదు. చలిగాలి రివ్వున కొరికేసేటట్లుగావీస్తోంది. గగనమండల మంతా శ్యామల వర్ణముగు కారు మేఘ సము దాయము ఆవరించి వుంది. ఆకాశం కంట తడి బెట్టు చున్నట్లు సన్నటి తుంపర పడుతోంది.

ముందు తాను దిగి తర్వాత తాతను మెల్లిగా దింపింది. ఆ పిల్ల. ఇద్దరు పట్టాలు దాటుతున్నారు. అంతే! పేటనుంచి వస్తున్న రైలు రివ్వునవచ్చియిద్దరిని కబ ళించి వైచి వాళ్ల కష్టాలను గట్టెక్కించింది. నాల్గురోజులు అంతా ఈ విషయాన్ని గోలగా చెప్పుకొన్నారు. కాని తర్వాత అంతా మరచిపోయారు. ఇది సహజమే!

కళ్లు తెరచి చూచాను. గడియారం వంకచూస్తే సాయంత్రం ఆరుగంటలు కావస్తోంది. చొక్కా వేసుకొని లా కాలేజీకి పరుగుత్తాను.

ఇది స్వప్నగత వృత్తాంతమేనా!!!


# జన్మ నిగ్రహము

జన్మ నిగ్రహము అవసరమని కొందరు అనవసరమని కొందరు ధనవంతులు వాదోపవాదములు సాగించుచున్నారు. లెక్కలేనన్ని పిల్లలు గలిగి తక్కువ ఆదాయములో కాలము గడపుట అనిన యెంత కష్టమో అనుభవించేవారికి తెలియును. ఆ కష్ట నివారణకే యీ జన్మ నిగ్రహ సాధనలు.

## పురుషులకు—

పురుషులు ఉపయోగించు రబ్బరు సాధనము. యీ చక్కని జన్మనిగ్రహ సాధనమే గాక సుఖవ్యాధులు సోకనే సోకవు.

ఈ రబ్బరు సాధనము వెల 1-కి ఒక రూపాయి.

## స్త్రీలకు—

ఇదియు రబ్బరు సాధనమే. పట్టుదారము గలిగి ఉపయోగించుటకు అను కూలమైన సాధనము. పాశ్చాత్య దేశాలలో లక్షలకొలది యీ సాధనమును ఉపయోగించుచున్నారు. ధర 1-కి రు. 2—8—0

ఆర్యన్ బుక్ డిపో,

ట్రిప్లికేన్, మదరాసు.